www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 2 సెప్టెంబరు 2023

5



సకాలంలో లక్ష్యాలు పూర్తి చేయాలి : కలెక్టర్

భీమవరం: ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి రీసర్వే, అసైన్డ్ భూములు, సివిల్ సప్లై, గృహ నిర్మాణం, అడంగళ్ ఎలక్షన్స్, హౌస్ టూ హౌస్ వెరిఫికేషన్, భూ సేకరణ, టూరిజం ప్రాజెక్ట్స్, మీసేవ, వాటర్ టాక్స్, ఓటిఎస్, సిసిఆర్‌సి, ఒటిఎస్ రిజిస్ట్రేషన్లు, పిఎం కిసాన్ తదితర 16 అంశాలపై జిల్లాలోని అన్ని మండల అధికారులతో జిల్లా కలెక్టరు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మండలాలు వారీగా ప్రగతిని ఆమె అడిగి తెలుసుకున్నారు. లక్ష్యసాధనలో వెనుకబడిన మండలాల అధికారులపై జిల్లా కలెక్టరు అసహనం వ్యక్తం చేశారు. జిల్లాలో మూడో దశ రీసర్వే పనులు నేటి నుండి మొదలయ్యాయని, 18 మండలాల్లో 104 గ్రామాలు పనులు వేగవంతంగా జరగాలన్నారు. రెండో దశ రీసర్వే విజయవంతంగా పూర్తి చేసుకున్నామని, మిగిలిన సర్వే రాళ్లను పాతించి రైతులకు అప్పగించాలని తహశీల్దార్లును ఆమె ఆదేశించారు. మూడో దశ 104 గ్రామాలకు 100 ఓఆర్‌ఐలు వచ్చాయని, మిగిలిన 4 ఒఆర్‌ఐలు త్వరితగతిన రప్పించాలని సర్వే అధికారిని ఆమె ఆదేశించారు.

కమ్ముకొస్తున్న కరువు...!



ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల మండలం ఎం.నాగులపల్లిలో ఎండిన చెరువు



ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ఫాతిమాపురంలో వర్షంలేక బీటలు వారిన వరిపైరు

- ఖరీఫ్ సాగుపై వర్షాభావ ప్రభావం
- ఆగస్టులో అత్యంత దారుణంగా ఏలూరు జిల్లాలో 62 శాతం లోటు వర్షపాతం నమోదు
- 26 మండలాల్లో మైనస్ వర్షపాతం
- పలు మండలాల్లో ఎండిపోతున్న వరిచేలు
- చెరువులు ఎండిపోవడంతో భూగర్భ జలాలపై ప్రభావం
- తాగునీటి కోసం పశువులు సైతం ఇబ్బందులు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి


వర్షాభావం నేపథ్యంలో ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలు కరువు కోరల్లో చిక్కుకునే విపత్కర పరిస్థితులు నెలకొన్నాయి. వర్షాధార పంటలు పూర్తిగా దెబ్బతినే పరిస్థితి ఏర్పడింది. చెరువులు, కుంటలు ఎండిపోవడంతో భూగర్భజలాలపైనే తీవ్ర ప్రభావం పడుతోంది. గడిచిన ఆగస్టులో అత్యంత దారుణంగా జిల్లాలో సరాసరి వర్షపాతంలో 62 శాతం లోటు వర్షపాతం నమోదైంది. 60 శాతంపైగా లోటు వర్షం పాతం నమోదైన మండలాల్లో లింగపాలెం, టి.నరసాపురం, జంగారెడ్డిగూడెం, కామవరపుకోట, ద్వారకాతిరుమల, ఉంగుటూరు, పోలవరం, కొయ్యలగూడెం, భీమడోలు, పెదవేగి, పెదపాడు, చాట్రాయి, ముసునూరు, నూజివీడు, ఆగిరిపల్లి వంటి మండలాల్లో ఉన్నాయి. ఏలూరు జిల్లాలో 27 మండలాలుండగా ఆగస్టులో 26 మండలాల్లో మైనస్ వర్షపాతం నమోదైంది. గోదావరి డెల్టా ఆధారిత ప్రాంతమైన పశ్చిమగోదావరి జిల్లాలో ప్రస్తుతం కొంతమెరుగ్గా ఉన్నప్పటికీ, ఏలూరు జిల్లాలోని మెట్టప్రాంతంలో మాత్రం పరిస్థితులు ప్రమాదకరంగా మారుతున్నాయి. వరుణుడు ముఖం చాటేయడంతో ఖరీఫ్‌సాగుపై తీవ్ర ప్రభావం పడుతోంది. సాగునీరులేక పొలాలు దెబ్బతింటున్నాయి. రెండు జిల్లాల్లో దాదాపు నాలుగు లక్షల ఎకరాల్లో వరి పంటను రైతులు సాగుచేశారు. ఏలూరు జిల్లాలో దాదాపు 2.30 లక్షల ఎకరాల్లో వరిసాగు జరిగింది. ఇందులో వర్షాభావం, మోటార్లపై ఆధారపడిన సాగు పెద్దఎత్తున ఉంది. కుక్కునూరు, వేలేరుపాడు వంటి మండలాల్లో మిర్చి, పత్తి వంటి పంటలను రైతులు సాగుచేశారు. చినుకుజాడలేక జనం అల్లాడిపోతున్నారు. వేసవితరహాలో ఎండలు కాస్తుండటంతో ఉక్కపోతకు అల్లాడుతున్న పరిస్థితి నెలకొంది. చింతలపూడి మండలంలో దాదాపు 2,300 ఎకరాల వరకూ వర్షాధారంతో వరిసాగును రైతులు చేపట్టారు. వర్షాభావం వరి పంట దెబ్బతినే పరిస్థితి నెలకొంది. ద్వారకాతిరుమల మండలం ఎం.నాగులపల్లిలో ఉన్న చెరువులన్నీ ఎండిపోవడంతో పశువులకు సైతం తాగునీటికి ఇబ్బందులు ఏర్పడ్డాయి. దీంతో పట్టిసీమ ద్వారా చెరువులను నింపాలని అక్కడ రైతులు రోడ్డెక్కి ఆందోళన చేసిన పరిస్థితి నెలకొంది. మెట్ట ప్రాంతంలోని చెరువులు వర్షాల్లేక ఎండిపోతున్నాయి. దీంతో ఇటు పంటలకు, పశువులకు సైతం నీటి ఇబ్బందులు తలెత్తే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. వర్షాలు లేకపోవడంతో భూగర్భజలాలు అడుగంటి మోటారు బోర్లు నుంచి సైతం నీరు సక్రమంగా రావడం లేదు. దీంతో కరువు ఛాయలు ఉమ్మడి జిల్లాలో కనిపిస్తున్నాయి. అనేక మండలాల్లో ప్రత్యామ్నాయ పంటల కింద మినుము, పెసర వంటిపంటలు వేశారు. వర్షం లేకపోవడంతో ఆ పంటు కూడా దెబ్బతినే పరిస్థితి నెలకొంది. ఏజెన్సీ ప్రాంతంలో వేసిన మిర్చి, పత్తిపంటలు సైతం వర్షాభావం కారణంగా ఇబ్బందుల్లో చిక్కుకున్నాయి. మరికొద్దిరోజుల్లో వర్షాలు పడకపోతే ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలో దుర్భర పరిస్థితులు నెలకొనే ప్రమాదం కనిపిస్తోంది. ఇప్పటికే వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టిన రైతులకు ఏంచేయాలో అర్థంకావడం లేదు. జూలైలో వర్షం సరిపడనంత కురవడంతో రైతులు పంటలు వేశారు. ఆగస్టుకు వచ్చేసరికి పూర్తిగా వరుణుడు కనుమరుగైన పరిస్థితి ఉంది. దీంతో వేసిన పంటలు ప్రమాదంలో పడ్డాయి. పశ్చిమగోదావరి జిల్లాలో ప్రస్తుతానికి సాగునీటి ఇబ్బందులు లేకపోయి నప్పటికి మరికొద్దిరోజులు ఇదే పరిస్థితి కొనసాగితే తీవ్ర ఇబ్బందులు తప్పవని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. ఎండలకు వరిపొలాలు తెగుళ్ల బారిన పడుతున్నట్లు రైతులు చెబుతున్నారు. వర్షాలు లేక కరువు ఛాయలు అలముకుంటున్నాయి.

బిజెపి ప్రజావ్యతిరేక విధానాలు తిప్పికొట్టాలి

సిపిఎం సమరభేరిలో నేతలు - జిల్లావ్యాప్తంగా కొనసాగిన ఆందోళనలు - సంతకాలు చేస్తూ ఆదరిస్తున్న ప్రజలు

ప్రజాశక్తి - యంత్రాంగం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భారాల దెబ్బకు సామాన్య, మధ్యతరగతి ప్రజలు బతకలేని పరిస్థితి రాష్ట్రంలో దాపురించిందని సిపిఎం నేతలు తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ గతనెల 28వ తేదీ నుంచి ఈనెల నాలుగో తేదీ వరకూ జరిగే సిపిఎం 'సమరభేరి'లో భాగంగా శుక్రవారం జిల్లావ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు కొనసాగాయి. ఈ సందర్భంగా పార్టీ నేతలు ప్రభుత్వాల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పలు గ్రామాల్లో సిపిఎం నేతలు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంచుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. అనంతరం ప్రజల నుంచి సంతకాలు సేకరించారు. అనేకచోట్ల గ్రామసచివాలయాల వద్ద ధర్నా చేపట్టి, అధికారులకు వినతులు అందించారు.



భీమవరంలో..

తణుకు : నిరుద్యోగం, అధిక ధరలు వంటి సమస్యలు పరిష్కరించడంలో బిజెపి ఘోరంగా విఫలమైందని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి.వి.ప్రతాప్ ప్రశ్నించారు. శుక్రవారం పట్టణంలో 5, 8, 17, 18, 22 సచివాలయాల వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నాలు చేపట్టి అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎ.అజయకుమారి, గార రంగారావు, త్రిమూర్తులు, బ్రహ్మాజీ, కిరణ్, ఎస్.శ్రీనివాస్, టి.వెంకటేశ్వరరావు, శారద, సత్యవతి, పి.శేషుకుమారి, తరుణ్ తేజ్, గోపాల్, గణేష్ పాల్గొన్నారు.

గణపవరం : సిపిఎం సమరభేరిలో మండలంలోని కేశవరం, పిప్పర, అప్పన్నపేట, జల్లి కాకినాడ, కోమర్రు, తాళ్లపాలెం గ్రామ సచివాలయ కార్యదర్శులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాల్లో సిపిఎం జిల్లా నాయకులు జక్కంశెట్టి సత్యనారాయణ, మండల కార్యదర్శి పి.నరసింహమూర్తి, నరాలశెట్టి రామకృష్ణ, ఎం.వెంకటరావు, కేతా శ్రీనివాసు, నక్క లక్ష్మణరావు, గుత్తుల శ్రీనివాస్, పి.గోవిందు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పి.గోవింద, పి.ఓంకార్, బోడపాటి సంజీవరావు, కవల వెంకటేశ్వరరావు, మద్దాల నాగేశ్వరరావు, మామిడిశెట్టి వెంకటేశ్వరరావు, టి.మహాలక్ష్మి ఇప్పర్తి సత్యం పాల్గొన్నారు.

తణుకు రూరల్ : కేంద్రంలో మోదీ ప్రభుత్వం కార్పొరేట్లకు రూ.లక్షల కోట్ల రాయితీలిస్తూ పేద ప్రజలపై పెనుభారాలు మోపుతుందని సిపిఎం గ్రామ కార్యదర్శి బళ్ల వీర వీరభద్రరావు విమర్శించారు. సిపిఎం సమరభేరిలో భాగంగా స్థానిక సచివాలయం-2 వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం డిజిటల్ అసిస్టెంట్ ఎస్.మౌనికకు వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వాసా వెంకటేశ్వరరావు, రామకృష్ణ, విశ్వనాథం, సుబ్బారావు, కె.వీరభద్రరావు, వాటాల నాగేశ్వరరావు, నక్క కరుణకుమార్, తాళ్ల సత్యనారాయణ, గొల్లపల్లి రాజా, వీరవల్లి వెంకన్న పాల్గొన్నారు.

పెనుగొండ : సిపిఎం సమరభేరిలో భాగంగా కోలావరంలో సంతకాల సేకరణ చేపట్టినట్లు పార్టీ మండల కార్యదర్శి కౌరు జగన్నాథం తెలిపారు. అనంతరం గ్రామ సచివాలయం కార్యదర్శి వెంకటేశ్వరరావుకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎస్.వెంకటేశ్వరరావు, పాలా సత్యనారాయణ, రామ్మూర్తి, సత్యనారాయణ పాల్గొన్నారు.

గణపవరం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలపై భారాలను ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జక్కంశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. సిపిఎం సమరభేరిలో భాగంగా కేశవరంలో



వీరవాసరంలో..

ఆందోళన చేపట్టారు. అనంతరం సచివాలయ అధికారి రంగారావుకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పెచ్చెట్టి నరసింహమూర్తి మాట్లాడారు.

కాళ్ల : కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను వీడాలని సిపిఎం నాయకులు గొర్ల రామకృష్ణ డిమాండ్ చేశారు. సిపిఎం సమరభేరిలో భాగంగా కాళ్ల, ప్రాతాళ్లమెరక, మాలవానితిప్ప గ్రామాల్లో సంతకాల సేకరణ చేపట్టారు. ఆయా గ్రామ కార్యదర్శులకు వినతిపత్రాలు అందజేశారు. మండా సూరిబాబు, తిరుమాని శ్రీనివాస్, నాగిడి ఆంజనేయులు, గరికముక్కల ఆజమ్మ, పసుపులేటి సత్తిబాబు, నరసింహమూర్తి, యెహోషువ, లాజరు, రవి పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం: సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మూడోరోజు 13 నుండి 25వ వార్డు సచివాలయాల వద్ద సిపిఎం సమరభేరి నిరసనలు చేపట్టారు. అనంతరం సచివాలయ కార్యదర్శులకు వినతులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు, కరెడ్ల రామకృష్ణ మాట్లాడారు. జవ్వాది శ్రీను, మడకా రాజు, గొన్నాబత్తుల నాగేశ్వరరావు, పోతు శ్రీను, శిద్దిరెడ్డి శేషుబాబు, జవ్వాది శివ, పతివాడ నాగేంద్రబాబు, యడవల్లి వెంకన్న, కొమ్మిరెడ్డి ఉదయ్, గొర్రెల వంశీ ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

పాలకోడేరు : ప్రజలపై పెనుభారాలు మోపుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొద్దునిద్ర వీడాలని లేనిపక్షంలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జెఎన్‌వి.గోపాలన్ హెచ్చరించారు. ప్రజలపై భారాలు వేసి సంపన్నులకు కట్టబెట్టే విధానాలను కేంద్రప్రభుత్వం అవలంభిస్తుందని విమర్శించారు. సిపిఎం సమరభేరిలో భాగంగా విస్సాకోడేరులో సంతకాల సేకరణ చేపట్టారు. అనంతరం గ్రామ సచివాలయం వద్ద నిరసన తెలిపి పంచాయతీ కార్యదర్శి ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి శేషపు అశ్రియ్య, గ్రామ కార్యదర్శి కలిదిండి గోపాలరాజు, నాయకులు ఖండవల్లి వెంకన్న, చేబోలు శ్రీను, కూర్మారావు, ఎద్దు శ్రీను, కె.ఆనంద్, కడలి పోతురాజు పాల్గొన్నారు. పాలకోడేరు సచివాలయ వద్ద ధర్నా నిర్వహించి పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. వెండ్ర గ్రామంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు రామారావు, మూర్తి, అప్పారావు, లక్ష్మాస్వామి, నరసింహరావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

నరసాపురం : సిపిఎం సమరభేరిలో భాగంగా ఎన్టీఆర్ కాలనీ సచివాలయం-11లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం నరసాపురం పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు పొన్నాడ రాము, మంచిలి నీలకంఠం, నోముల కొండ, నాయకులు కవురు నాగభూషణం, మహ్మద్ అజీత్, పైల సత్తిబాబు, బత్తి నారాయణరావు, వాసా రామలింగం పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం రూరల్ : సిపిఎం సమరభేరి కార్యక్రమంలో భాగంగా మాధవరంలో ప్రజల నుంచి సంతకాలు సేకరించి సచివాలయ అధికారికి వినతిని అందించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు కండెల్లి సోమరాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గుత్తుల నరసయ్య, పులిదిండి జయమ్మ, గోపాల వెంకటరావు, పరమేష్ పాల్గొన్నారు.

భీమవరం : మోదీ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను, ధరలను అదుపుచేయడంలో ఘోరంగా విఫలమైందని సిపిఎం పట్టణ కార్యదర్శి బి.వాసుదేవరావు, సిపిఎం నాయకులు ఎం.వైకుంఠరావు విమర్శించారు. భీమవరం పట్టణంలో సచివాలయం-20 వద్ద ధర్నా చేసి అధికారులకు వినతులు అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు చైతన్య ప్రసాద్, డి.త్రిమూర్తులు, నాగు, చల్లబోయిన వెంకటేశ్వరరావు, కె.కృష్ణ, సాంబ, నాగేశ్వరరావు, సాయమ్మ, సిహెచ్.వరలక్ష్మి, కుమారివెంకన్న పాల్గొన్నారు.

పోడూరు : సిపిఎం సమరభేరిలో భాగంగా స్థానిక పంచాయతీ కార్యదర్శి పి.రవికి ప్రజా సమస్యలపై వినతిని అందించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి పిల్లి ప్రసాద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బొంతు శ్రీను, బురాబత్తుల వెంకట్రావు పాల్గొన్నారు.

పెంటపాడు : స్థానిక సచివాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యాన ధర్నా నిర్వహించారు. సచివాలయం అధికారి శ్రీనివాసరావుకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి చిర్ల పుల్లారెడ్డి, నాయకులు సిరపరపు రంగారావు, కర్రి నాగిరెడ్డి, కొవ్వూరు రామిరెడ్డి, గిద్ద శ్రీను, వీరబత్తుల ప్రసాద్, కె.శ్రీను పాల్గొన్నారు.

మొగల్తూరు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై మోపుతున్న అధిక భారాలను ఉపసంహరించుకోవాలని మండలంలోని సచివాలయాల వద్ద సిపిఎం నాయకులు నిరసన కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా మండల నాయకులు ఎడ్ల చిట్టిబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొత్తపల్లి నాగరాజు పాల్గొన్నారు.

భీమవరం రూరల్ : సిపిఎం సమర బేరిలో భాగంగా మండలంలోని వెంప గ్రామంలో నాయకులు సంతకాల సేకరణ చేపట్టారు. అనంతరం సచివాలయ కార్యదర్శి జి.కృష్ణమోహన్‌కి వినతిని అందించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్ ఇంజేటి శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వేగి ప్రసాద్, నేతల కృపానందం, ఈద భూషణం మందమార్తమ్మ, చిలకపట్టు శకుంతల, గూడూరి సత్య, పూర్ణిమ, కింబూరి రమణమ్మ, బాలం సక్కుబాయి, భాయ్ పాల్గొన్నారు.

వీరవాసరం : ధరలను అదుపు చేయలేని ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పాలంటూ సిపిఎం నేతలు ప్రజలకు పిలుపునిచారు. సమరభేరిలో భాగంగా మండలంలో వివిధ సచివాలయాల వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తరపాలెంలో విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని కోరుతూ అధికంగా బిల్లు వచ్చిన రశీదులను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు జుత్తిగ నరసింహమూర్తి కేతా జ్యోతిబసు, పాలా కోటేశ్వరావు, జుత్తిగ సాంబియాంభ, యాళ్లబండి నారాయణమూర్తి, కేతా దానయ్య, జుత్తిగ శ్రీనివాస్, మైగాపుల త్రిమూర్తులు పాల్గొన్నారు.

యలమంచిలి : సిపిఎం సమరభేరిలో భాగంగా మండలంలోని చించినాడ, యలమంచిలి, ఏనుగువాని లంక, కలగంపూడి, కట్టుపాలెం, కాంబోట్లపాలెం, ఇలపకుర్రు, దొడ్డిపట్ల తదితర గ్రామాల్లోని సచివాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా కరెంట్ బిల్లులు దహనం చేసి నిరసన తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ మండల కార్యదర్శి కానేటి బాలరాజు, నాయకులు దేవ సుధాకర్, గొల్ల ఏడుకొండల శ్రీనివాస్, మాసవరపు సుబ్బారావు, గుబ్బల చక్రపాణి, పి.జార్జిబాబు, ఇంజేటి శ్రీనివాస్, అంబటి రంగనాయకులు పాల్గొన్నారు.

ఉండి : మండలంలోని పాములపర్రు, ఉండి, యండగండి, ఎన్ఆర్‌పి అగ్రహారం, చెరుకువాడ, అర్తమూరు, పాందువ్వ గ్రామ సచివాలయాల వద్ద సిపిఎం సమరభేరి నిరసనలు చేపట్టారు. అనంతరం ఆయా సచివాలయ కార్యదర్శులకు వినతులు అందించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ధనికొండ శ్రీనివాస్ మాట్లాడారు. ఆయా కార్యక్రమంలో నాయకులు చీర్ల శేషు, నిమ్మితి కిషోర్, రామకూరి వెంకటరత్నం, వీరవల్లి మాధవరావు, వీరవల్లి శ్రీనివాస్, కిల్లారి తవిటినాయుడు, మామిడాల నాగేశ్వరరావు, కింతాడ రమేష్ పాల్గొన్నారు.

ఆకివీడు : స్థానిక సచివాలయం-5 వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు పెంకి అప్పారావు మాట్లాడారు. అనంతరం సచివాలయ కార్యదర్శి నిర్మలకుమారికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు విజయ లావణ్య, బివి.వర్మ, షేక్ వలి, గోపిశెట్టి రాణి, పి.కృష్ణవేణి, గేదెల రాము, బి.కల్యాణి, ఎ.సతీష్ పాల్గొన్నారు.

రైతులకు వెన్నుదన్నుగా రైతు భరోసా

జిల్లా కలెక్టర్ ప్రశాంతి

ప్రజాశక్తి - భీమవరం

కౌలు రైతులకు వెన్నుదన్నుగా రైతుభరోసా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. వైఎస్ఆర్ రైతు భరోసా ద్వారా రాష్ట్రంలోని పంట సాగుదారు హక్కు పత్రాలు కౌలు రైతులు, దేవాదాయ భూముల సాగుదారులకు తొలి విడత రూ.7500 చొప్పున వరుసగా ఐదో విడత వైఎస్ఆర్ రైతు భరోసా సాయం, ఇన్‌పుట్ సబ్సిడీని రైతుల ఖాతాలకు జమ చేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బటన్ నొక్కి ప్రారంభించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ కైగాల శ్రీనివాసరావు, సభ్యులు కొట్టి కుటుంబరావు, జిల్లా వ్యవసాయ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఎ.దుర్గేష్, వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులు కార్యక్రమాన్ని వర్చువల్‌గా తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కౌలు రైతులు పెట్టుబడి సాయం వినియోగించుకుని లబ్ధి పొందాలన్నారు. కోస్తా తీరంలో ఉండటం, గోదావరి నది డెల్టా ప్రాంతం కావడం కారణంగా తరచూ తుపాను, వరదలు సంభవించి రైతులు పంటను నష్టపోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఏ పంటకాలంలో దెబ్బతిన్న పంటలకు ఆ పంట కాలం ముగిసే లోపల పెట్టుబడి సహాయాన్ని కూడా అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో వైఎస్ఆర్ రైతు భరోసా ద్వారా 6,030 కౌలు రైతులకు రూ.7,500 చొప్పున ఐదో విడత మొదటి దఫా ఆర్థిక సాయంగా రూ.4.52 కోట్లు, అలాగే పంట నష్టపోయిన 512 మంది రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీగా రూ.33.45 లక్షలు రైతులు ఖాతాల్లో జమచేయడం జరిగిందన్నారు. అనంతరం లబ్ధిదారు రైతులకు జిల్లా కలెక్టర్ చేతులు మీదుగా నమూనా చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు



రైతులకు నమూనా చెక్కును అందిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రశాంతి

ప్రజా సంక్షేమమే లక్ష్యం : మంత్రి కొట్టు

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

ముఖ్యమంత్రి ప్రతి కుటుంబానికీ పెద్ద కొడుకులా సంక్షేమ పథకాలతో ఆర్థికంగా ఆదుకుంటున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. వైఎస్ఆర్ పెన్షన్ కానుక ద్వారా వృద్ధులకు వారివారి కుటుంబాల్లో ఎంతో గౌరవం పెంచారన్నారు. తాడేపల్లిగూడెం మున్సిపాల్టీ పరిధిలో కొత్తగా మంజూరైన పెన్షన్లను స్థానిక క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మంత్రి కొట్టు చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతినెలా ఒకటో తేదీన తెల్లవారకుండానే 67 లక్షల మందికి ఇంటింటికీ వెళ్లి వాలంటీర్లు తలుపుతట్టి పెన్షన్లు అందజేస్తున్నారన్నారు. ఒక్క తాడేపల్లిగూడెం పట్టణంలోనే ప్రతి నెలా 9,239 మందికి రెండు కోట్ల 59 లక్షల 71 వేల రూపాయలను పెన్షన్ల రూపంలో అందజేస్తున్నామని చెప్పారు. ఇంత పెద్ద మొత్తంలో పెన్షన్లు ఇవ్వడం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిలోని మానవతా దృక్పథానికి నిదర్శనమన్నారు. వైఎస్ఆర్ పెన్షన్ కానుక ద్వారా వృద్ధులకు ప్రతినెలా 2,750 రూపాయలు ఇస్తుండడంతో ఆయా కుటుంబాల్లో వారికి ఎంతో గౌరవం, మానవ సంబంధాలు పెరిగాయన్నారు. పట్టణంలో ప్రతి పేదవాడికీ రూ.10 లక్షలు విలువైన ఇంటి స్థలం, ఇల్లు ముఖ్యమంత్రి జగనన్న ఆస్తిగా ఇచ్చారన్నారు. ప్రతి కుటుంబాన్నీ పెద్దకొడుకులా ఆదుకుంటున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని నిలబెట్టుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అనపర్తి శామ్యూల్, వన్‌టౌన్ సచివాలయాల కన్వీనర్ కోలుకులూరి ధర్మరాజు, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు తెన్నేటి జగ్జీవన్, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ బొడ్డు సాయిబాబా, మాజీ కౌన్సిలర్ పచ్చమట్ల సావిత్రి, మేడపాటి చెల్లారెడ్డి పాల్గొన్నారు.



కొత్తగా మంజూరైన పెన్షన్లు పంపిణీ చేస్తున్న ఉప ముఖ్యమంత్రి కొట్టు

పెనుమంత్ర ఎస్ఐగా షేక్ మదీనాబాష

ప్రజాశక్తి - పెనుమంత్ర

పెనుమంత్ర మండల ఎస్ఐగా షేక్ మదీనా భాషా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకూ ఇక్కడ పనిచేసిన బి.సురేంద్రకుమార్ ఏలూరు జిల్లాకు బదిలీ అయ్యారు. భాషా మోగల్తూరు, వీరవల్లి, మచిలీపట్నం, ఏలూరు జిల్లాలో పనిచేసి బదిలీపై ఇక్కడకు వచ్చారు.



80 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి

ప్రజాశక్తి - మొగల్తూరు

మండలంలో 80 శాతం పింఛన్ల పంపిణీ పూర్తయినట్లు ఎంపిడిఒ ఉండ్రు బాబ్జిరాజు తెలిపారు. మండలంలోని 17 గ్రామాలకు సంబంధించి 10.355 పెన్షన్లతో పాటు కొత్తగా ఈ నెల 229 పింఛన్లు మంజూరయ్యాయన్నారు. సోమవారం ఉదయం నుంచి వాలంటీర్లతో పాటు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, పార్టీ నాయకులు పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారని తెలిపారు. 10,584 పింఛన్లకు గాను 8,558 మందికి అందించినట్లు ఆయన తెలిపారు.

టిటిడి బోర్డు సభ్యులు గాదిరాజుకు ఘనస్వాగతం

ప్రజాశక్తి - ఉండి

టిటిడి బోర్డు సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మండలానికి వచ్చిన గాదిరాజు వెంకట సుబ్బరాజుకు ఉండిలో డిసిసిబి ఛైర్మన్ పివిఎల్.నరసింహరాజు ఆధ్వర్యంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నరసింహరాజు మాట్లాడుతూ వైసిపిలో కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. ప్రతిఒక్కరికీ పదవులు లభిస్తాయని కానీ అవి ముందూవెనుక అవుతుంటాయని, కంగారుపడొద్దని, పదవులు రానివారు నిరుత్సాహపడాల్సిన అవసరం లేదని సూచించారు.

ప్రజాశక్తి మరింత అభివృద్ధి చెందాలి

పత్రిక 43వ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక ఆవిష్కరణలో కలెక్టర్

ప్రజాశక్తి - భీమవరం

ప్రజాశక్తి పత్రిక 42 వసంతాలు పూర్తిచేసుకుని 43వ వసంతంలోకి అడుగుపెట్టడం అభినందనీయమని, రానున్న రోజుల్లో ప్రజాశక్తి పత్రిక మరింత అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆకాంక్షించారు. ప్రజాశక్తి 43 వార్షికోత్సవ భీమవరం డివిజన్ ప్రత్యేక సంచికను కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ప్రశాంతి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిలా ప్రజాశక్తి పత్రిక ముందుకు సాగాలన్నారు. ప్రజా సమస్యలను వెలికితీసి వాటి పరిష్కారానికి ప్రజాశక్తి కృషి చేయాలన్నారు. అటువంటి సమస్యలు అధికారుల దృష్టికి కూడా తీసుకురావాలని, తద్వారా సమస్యలు పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. వాస్తవాలపై కేంద్రీకరించి పత్రికల్లో ప్రచురిస్తే ప్రజాదరణ మరింత పెరుగుతుందని, ప్రజల్లో కూడా పత్రిక పట్ల ప్రత్యేకమైన నమ్మకం ఏర్పడుతుందని తెలిపారు. పత్రికల్లో ప్రజాశక్తి పత్రికకు ప్రత్యేక స్థానం ఉందని, భవిష్యత్తులో దాన్ని కొనసాగించే విధంగా యాజమాన్యం, సిబ్బంది, విలేకరులు కృషి చేయాలన్నారు. రానున్న రోజుల్లో పత్రిక మరింత అభివృద్ధి సాధించి మరిన్ని వార్షికోత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. వార్షికోత్సవం సందర్భంగా పత్రిక యాజమాన్యం, సిబ్బంది, విలేకరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి జెడ్ వెంకటేశ్వరరావు, ప్రజాశక్తి జిల్లా సమన్వయ కమిటీ కన్వీనర్, డెస్క్ ఇన్‌ఛార్జి వేంద్ర శివప్రసాద్, ఎడివిటి జిల్లా ఇన్‌ఛార్జి పెనుమత్స నారాయణరాజు, భీమవరం జిల్లా కేంద్రం విలేకరి ఉండ్రు నరేష్, భీమవరం రూరల్, ఆకివీడు విలేకరులు గూడూరు నాగరాజు, జి.వెంకటేశ్వరరావు, ఎడివిటి డివిజన్ ఇన్‌ఛార్జి సాయి, సర్క్యులేషన్ ఇన్‌ఛార్జి పెద్దిరాజు పాల్గొన్నారు.



ప్రజాశక్తి ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రశాంతి



మాట్లాడుతున్న సూర్యచక్రవాణి

చట్టాలపై విద్యార్థినులకు అవగాహన

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

స్థానిక శశి ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం విద్యార్థినులకు లైంగిక వేధింపుల నివారణ, దిశ, నిర్భయ, పోక్సో చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి డాక్టర్ సిహెచ్ సూర్యచక్రవాణి గణపవరం మండల శిశు సంక్షేమ ప్రాజెక్టు అధికారి టి.లక్ష్మి సరస్వతి పాల్గొని విద్యార్థినులకు అత్యవసర సమయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మహిళల సంరక్షణ కోసం ఉపయోగపడే టోల్ ఫ్రీ నంబర్లు, దిశ యాప్ తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సిహెచ్ భవాని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కార్యక్రమం పోషణ మహోత్సవ వారోత్సవాల్లో భాగంగా కళాశాల విద్యార్థినులకు సేంద్రియ ఆహారం, సిరి ధాన్యాలు, పోషక పదార్థాలు మొదలగు వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మొహమ్మద్ ఇస్మాయిల్ మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థినుల భద్రతకు కావాల్సిన అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ మహిళా సాధికారిక కమిటీని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో శశి విద్యాసంస్థల డైరెక్టర్ బూరుగుపల్లి రవి రాణి, వివిధ విభాగాల డీన్లు, అధిపతులు పాల్గొన్నారు.

డిఎన్ఆర్‌కు వసుధ ఫౌండేషన్ విరాళం

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లు డిఎన్ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు వసుధ ఫౌండేషన్ మంతెన వెంకట్రామరాజు అందించిన లక్ష రూపాయల విరాళంతో పరీక్షలు రాసుకోవడానికి అనువైన 50 కుర్చీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వసుధ ఫౌండేషన్ హైదరాబాదుకు చెందిన మంతెన నరసింహరాజు వీటిని ప్రారంభించారు. కళాశాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆనందపడి ప్రిన్సిపల్ అభ్యర్థన మేరకు రూ.25 వేలు తమవంతు సహాయం అందచేస్తామన్నారు. వారి స్నేహితుడు మేడపాడుకు చెందిన బుద్ధ రాజు సూర్యనారాయణరాజు కూడా కళాశాల అభివృద్ధికి రూ.25 వేలు అందజేస్తామన్నారు. వేగేశ్న అశ్వినీరాజు మాట్లాడుతూ చదువుతోపాటు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. ప్రిన్సిపల్ శోభారాణి, వైస్‌ప్రిన్సిపల్ రవిశంకర్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తెలిపారు.

ఆరోగ్యవంతమైన గ్రామంగా తీర్చి దిద్దాలి

ప్రజాశక్తి - గణపవరం

ఆరోగ్యవంతమైన గ్రామంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిహెచ్ అగ్రహారం గ్రామ సర్పంచి చుక్కా అప్పారావు అన్నారు. శుక్రవారం గణపవరం మండలం సిహెచ్ అగ్రహారంలో జరిగిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గ్రామంలో చెత్తా చెదారాలు రోడ్లపై వేయకుండా ఊరికి దూరంగా వేయాలన్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో మురుగునీరు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. మురుగునీరు నిల్వ ఉండడం వల్ల దోమలు పెరిగి అంటురోగాలు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యవంతమైన గ్రామంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ప్రశాంతి, ఆరోగ్య సహాయకులు నామాల రాజు, కాశిపాడు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రవికుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న ఐసిడిఎస్ సిడిపిఒ కృష్ణకుమారి

పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - పెనుమంట్ర

గర్భిణులు, బాలింతలు ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ సిడిపిఒ ఎ.కృష్ణకుమారి అన్నారు. పౌష్టికాహార వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం నత్తా రామేశ్వరం కోడ్ నంబర్ 10వ అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని సిడిపిఒ పరిశీలించారు. ప్రతి ఒక్కరూ పౌష్టికాహార కిట్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి, ఎఎన్ఎం టి.వెంకటలక్ష్మి, గర్భిణులు, బాలింతలకు పాల్గొన్నారు.

పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి - మొగల్తూరు

జననేత పవన్ కళ్యాణ్ అని జనసేన నర్సాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొమ్మిడి నాయకర్ అన్నారు. శుక్రవారం సాయంత్రం చిరు, పవన్ అభిమానుల మొగల్తూరు మండల శాఖ అధ్యక్షుడు దాసరి కృష్ణాజీ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను సీతారాంపురంలోని స్వర్ణాంధ్ర కళాశాల వద్ద ముందుగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేకులు నాయకర్ కోసే ప్రజలకు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో లక్కు బాబి, ముక్కుగిరి, వాతాడి కనకరాజు, దాసరి నాగరాజు, సూర్యతేజ ఉన్నారు.

నరసాపురం టౌన్ : పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా నరసాపురం నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు నరసాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జనసైనికులు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. అనంతరం భవన నిర్మాణ కార్మికులకు భోజనం ఏర్పాటు చేసి వారు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని వారికి జనసేన పార్టీ తరపున భరోసా ఇచ్చారు. నరసాపురం కళ్యాణి మానసిక వికలాంగుల పాఠశాలలో విద్యార్థులకు భోజనాలు ఏర్పాటు చేసి వారి బాగోగులు తెలుసుకుని వారికి కేక్ కటింగ్ చేయించి సందడి చేశారు. అనంతరం సీతారామపురం స్వర్ణాంధ్ర కాలేజీలో విద్యార్థుల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

భీమవరం రూరల్ : పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఈ నెల 2న భీమవరం జెపి రోడ్డులోని జనసేన పార్టీ కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని జనసేన వీరవాసరం జెడ్‌పిటిసి గుండా జయప్రకాష్ తెలిపారు. శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దీనిలో భాగంగానే జెపి రోడ్డులో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తామని, 500 మందితో మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నామని, వికలాంగులకు వస్త్రాలు, బధిర విద్యార్థులకు బిస్కెట్స్, పలు విద్యా సంస్థల్లో కేక్ కట్ చేస్తామని తెలిపారు.

150 వినాయక విగ్రహాలు అందజేస్తాం

జెపి ఫౌండేషన్ తరపున వినాయక చవితిని పురస్కరించుకుని ఈ నెల 17న 6 నుంచి 16 అడుగుల సుమారు 150 వినాయక విగ్రహాలను మండపలకు ఉచితంగా అందజేస్తున్నామని జయప్రకాష్ తెలిపారు.




రక్తదానం చేస్తున్న అభిమానులు

ఉచిత బస్‌పాస్‌లను వినియోగించుకోండి

ప్రజాశక్తి - గణపవరం

ప్రభుత్వం పేద విద్యార్థులకు అందిస్తున్న ఉచిత బస్సు పాసులను వినియోగించుకోవాలని శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) అన్నారు. శుక్రవారం గణపవరంలో బాలికల బాలుర జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన 250 మంది విద్యార్థులకు బస్సు పాసులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దూర ప్రాంతాల నుంచి పాఠశాలలకు వచ్చే పేద విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా బస్సు పాసులు అందజేస్తోందన్నారు. బస్సు పాసులతోపాటు ప్రభుత్వం విద్యార్థులకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని చెప్పారు. తాడేపల్లిగూడెం ఆర్‌టిసి డిపో మేనేజర్ వైఎస్ఎన్.మూర్తి మాట్లాడుతూ విద్యార్థులకు కావాల్సిన బస్సు పాసులకు అవుతున్న ఖర్చులను స్థానిక వైసిపి నాయకులు కాకర్ల శ్రీనివాసు చెల్లించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం శ్రీనివాసరావుకు మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎంవిఎస్ఎన్.మూర్తి, ఎం.మూర్తి, ఎంఇఒలు పి.శేషు బాలయ్య నిడమర్రు ఎంఇఒ కె.రాంబాబు, గణపవరం జెడ్‌పిటిసి సోమలక్ష్మి, తహశీల్దార్ పి.లక్ష్మి పాల్గొన్నారు.



విద్యార్థులకు పాస్‌లు అందజేస్తున్న ఎంఎల్‌ఎ

విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి : ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి - గణపవరం

రాష్ట్రంలో విద్యాభివృద్ధికి జగన్ ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు(వాసుబాబు) అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్‌లో రెండు కోట్ల రూపాయలతో నిర్మించిన 12 అదనపు తరగతి గదులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం ప్రతి విద్యార్థికీ విద్యను అందించే విధంగా కృషి చేస్తోందన్నారు. విద్యార్థుల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు ద్వారా వారికి నిధులు అందించి వారి విద్యాభివృద్ధికి కృషి చేస్తోందని చెప్పారు. విద్యార్థులు ఇరుకు గదుల్లో ఉండకుండా విశాలమైన తరగతి గదులు నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని వసతులూ ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. కార్పొరేటు విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను విద్యార్థులకు అందించి వారి విద్యాభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని చెప్పారు. అన్ని తరగతుల విద్యార్థులకు ఉపాధ్యాయులు పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులను ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని చెప్పారు ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి దేవవరపు సోమలక్ష్మి సర్పంచి మోర అలంకారం మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు సలాది రత్నం దుర్గాకుమారి, ఎంపిటిసి బత్తి సీతామాలక్ష్మి, మండల ఎంఇఒలు పి.శేషు బాలయ్య, తహశీల్దార్ శ్రీలక్ష్మి హైస్కూల్ హెచ్‌ఎం ఎం.మూర్తి, నిడమర్రు ఎంఇఒ రాంబాబు, వైసిపి నాయకులు దండు రాము, రొంగల శ్రీను, సోమరాజు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యా సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి - కాళ్ల

విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ చేయడం అభినందనీయమని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి జుత్తిగ నాగరాజు అన్నారు. పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఎరుబండి రామాంజనేయులు ఆధ్వర్యంలో కోమటిగుంట, సూర్యారావు పేట గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలో 50 మంది విద్యార్థులకు సుమారు రూ.13 వేల విలువ చేసే నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు, విద్యా సామగ్రి శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎరుబండి రామాంజనేయులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ పుట్టినరోజు శనివారం కాళ్ల జనసేన కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తామన్నారు. భవన నిర్మాణ కార్మికులకు, పారిశుధ్య కార్మికులకు అన్న సమారాధన నిర్వహిస్తున్నామన్నారు. పారిశుధ్య కార్మికులకు రక్షణ కిట్లు అందజేస్తామన్నారు. చినఅమిరం అనాధాశ్రమంలో, మహాదేవపట్నం వృద్ధాశ్రమంలో సుమారు 90 మందికి భోజనాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. దొడ్డనపూడిలో సర్పంచి కొల్లి సుబ్బారావు ఆర్థిక సహకారంతో నిర్మించిన నూతన భవనం ప్రారంభోత్సవం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గడి రాము, ఓగిరాల రాజేష్, ఇర్రింకి జగన్, నిమ్మల గోపాలకృష్ణ, కోళ్లకలపూడి శివకృష్ణ నూకల భోగేంద్ర, మేకా కాశీ చరణ్, నారిన శ్రీను పాల్గొన్నారు.



విద్యార్థులకు విద్యా సామగ్రి అందజేస్తున్న నాగరాజు

క్యాంపస్ ఇంటర్వ్యూలకు 18 మంది ఎంపిక

ప్రజాశక్తి - పాలకొల్లు

స్థానిక ఛాంబర్స్ డిగ్రీ, పీజీ కళాశాలలో దివిస్ లాబొరేటరీస్ వారిచే బిఎస్‌సి, ఎంఎస్‌సి విద్యార్థులకు జరిగిన క్యాంపస్ ఇంటర్వ్యూలో 55 మంది హాజరు కాగా వారిలో 18 మంది ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ దిరిశాల వెంకటేశ్వరరావు తెలిపారు. వీరికి నెలకు రూ.18 వేలు జీతం ఉంటుందని, పిఎఫ్, గ్రాడ్యూటీ, ఇఎస్ఐ, వైద్య సదుపాయం, వార్షిక బోనస్ తదుపరి సౌకర్యాలు ఉంటాయని దివీస్ లాబరేటరీస్ హెచ్‌ఆర్ మేనేజర్స్ సిహెచ్.పూర్ణ ప్రసాద్, ఎ.రాజేష్ తెలిపారు. ఛాంబర్స్ కళాశాల విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలకు వేదికగా నిలుస్తోందని, నైపుణ్యాభివృద్ధికి తగిన ఏర్పాట్లు, సౌకర్యాలు కల్పిస్తూ ప్రాంగణ ఎంపికలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని కళాశాల ఛైర్మన్ కెవిఆర్ నరసింహారావు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన అభ్యర్థులందరికీ నరసింహారావు, కళాశాల కార్యదర్శి కలిదిండి రామరాజు, ప్లేస్మెంట్ ఆఫీసర్ కె.లక్ష్మణరావు, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.



మాట్లాడుతున్న సంస్థ సభ్యులు చల్లా దానయ్య నాయుడు

హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

ప్రజాశక్తి - నరసాపురంటౌన్

అసంఘటిత కార్మికులకు ఎన్నో హక్కులు ఉన్నాయని, వాటిపై అవగాహన కలిగి ఉండాలని, న్యాయపరమైన సలహాలు, సహాయం అవసరమైనవారు మండల న్యాయ సేవా సంస్థను సంప్రదిస్తే ఉచిత న్యాయ సహాయం అందజేస్తారని నరసాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులు, సంస్థ సభ్యులు చల్లా దానయ్య నాయుడు అన్నారు. అసంఘటిత కార్మికుల హక్కులపై అవగాహన సదస్సు మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ హాల్లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు యర్రంశెట్టి దేవేంద్ర ఫణికర్, ఉచిత న్యాయవాదులు నక్కా ఆనందబాబు, ధనాల చాముండేశ్వరి, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.


తల్లిదండ్రులు మందలించారని..
విద్యార్థిని ఆత్మహత్య

ప్రజాశక్తి - భీమవరం రూరల్

తల్లిదండ్రులు మందలించారని మనస్తాపం చెందిన ఇంటర్ విద్యార్థిని యనమదుర్రు డ్రెయినేజీలోకి దూకి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శుక్రవారం పట్టణంలో చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక 34వ వార్డుకు చెందిన బలిసిమూడి బిసి కాలనీ 34వ వార్డుకు చెందిన వాసంశెట్టి బాలాజీ కుమార్తె హారిక (16) పట్టణంలోని ఒక ప్రయివేటు కళాశాలలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతోంది. అయితే గురువారం తల్లిదండ్రులు మందలించడంతో మనస్తాపం చెందిన హారిక చేపల మార్కెట్ వద్ద ఉన్న యనమదుర్రు డ్రెయిన్‌లోకి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. శుక్రవారం ఉదయం హారిక మృతదేహం కనిపించింది. స్థానికులు టూటౌన్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. హారిక తండ్రి ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని వెలికి తీసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



మృతదేహాన్ని తీస్తున్న వైనం



టిడ్కో ఇళ్లు పరిశీలించి మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ నిమ్మల

టిడ్కో ఇళ్ల పరిశీలన

ప్రజాశక్తి - పాలకొల్లు

పట్టణంలోని ఎన్‌టిఆర్ టిడ్కో గృహాలను ఎంఎల్‌ఎ నిమ్మల రామానాయుడు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ పేదవారి కల నెరవేర్చాలని ఆనాడు టిడిపి హయాంలో 90 శాతం ఇళ్లు పూర్తి చేస్తే 4 సంవత్సరాలైనా ఒక్క అర బస్తా సిమెంటు కూడా వేసి ఎటువంటి పని కూడా పూర్తి చేయకుండా వైసిపి మొద్దు నిద్రపోతోందని చెప్పారు. 10 శాతం పనులు పూర్తిచేస్తే పేదవారికి ఎంతో ఆసరాగా ఉండేదన్నారు. తాము ఆ రోజు పోరాటం చేసి ఉద్యమాలు చేస్తే, ఈ ప్రభుత్వం కొంతమందికి మాత్రమే గృహాలు ఇచ్చి వారికి కావాల్సిన మౌలిక వసతులు ఇప్పటికీ కలుగజేయకుండా నిర్లక్ష్యంగా ఉందన్నారు. ఇక్కడ నివాసం ఉంటున్న ప్రజలకు ఎటువంటి ఇబ్బంది రాకూడదని గతంలోనే 33 కెవి సబ్‌స్టేషన్, స్ట్రీట్ లైట్లుకు సొమ్ము చెల్లించినట్లు తెలిపారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

ప్రజాశక్తి - ఉండి

ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టవచ్చని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది తెలిపారు. మండలంలోని పలు గ్రామాల్లో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది మాట్లాడుతూ నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో, మురుగు కాల్వల్లో బ్లీచింగ్ చల్లడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టవచ్చన్నారు. ప్రస్తుతం వర్షాకాలం నేపథ్యంలో ప్రతి ఒక్కరూ దోమ తెరలు వాడాలన్నారు.

కొత్తపాలెంలో ఫ్యామిలీ డాక్టర్

ప్రజాశక్తి - మొగల్తూరు

కొత్తపాలెంలోని వైఎస్ఆర్ హెల్త్‌క్లినిక్‌లో శుక్రవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. మొగల్తూరులోని పిహెచ్‌సి వైద్యులు దినేష్‌కుమార్ సుమారు 50 మందిని పరీక్షించి మందులు అందజేశారు. అనంతరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులను పరీక్షించారు. లేవలేని స్థితిలో ఉన్న పలువురి ఇంటికెళ్లి పరీక్షించి వారికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శ్రీనివాసరావు, హేమ దుర్గాదేవి, ప్రభాకర్ సతీష్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



బాధితురాలికి సాయం అందజేస్తున్న యాజమాన్యం

బాధితురాలికి సాయం

ప్రజాశక్తి - మొగల్తూరు

మండలంలోని కెపిపాలెం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కుమార్తె రేష్మ అనారోగ్యానికి గురైంది. రేష్మాకు భీమవరంలోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. మొగల్తూరులోని పాతకాల సెంటర్ ప్రాంతంలో ఉన్న విజ్డమ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల యాజమాన్యం సమకూర్చిన రూ.11,260 నగదును మొగల్తూరులోని స్నేహ అటు యూనియన్ సభ్యులకు అందించారు. పాఠశాల ప్రిన్సిపల్ పిడి కుమార్, పి రమాదేవి పాఠశాల సిబ్బంది ఉన్నారు.

14, 15 తేదీల్లో ఎస్ఆర్‌కెఆర్‌లో కంప్యూటర్ విజన్‌పై వర్క్ షాప్

ప్రజాశక్తి - భీమవరం రూరల్

ఎస్ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఈ నెల 14, 15 తేదీల్లో 'కంప్యూటర్ విజన్' అంశంపై వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎం.జగపతిరాజు చెప్పారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను ఆయన శుక్రవారం కళాశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ హెడ్ డాక్టర్ వి.చంద్రశేఖర్, ఎఐ ఎంఎల్ విభాగం హెడ్, డాక్టర్ జిఎన్‌విజి.శిరీష తెలిపారు. కార్యక్రమానికి రిసోర్సెస్ పర్సన్‌గా సాఫ్ట్‌వేర్ రంగ నిపుణులు డి.భరణికుమార్ హాజరవుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అన్ని బ్రాంచుల విద్యార్థుల అధ్యాపకులు కూడా పాల్గొనే అవకాశం ఉందన్నారు. వర్క్‌షాప్‌లో పాల్గొనేవారు ముందుగా రిజిస్టర్ చేయించుకోవాలని ఆయన సూచించారు.లీ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆర్.శివకుమార్, విద్యార్థి ప్రతినిధి లీలాసాయి పవన్ పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లు అన్నక్యాంటీన్ వద్ద 984వ రోజు శుక్రవారం టిడిపి జిల్లా బిసి సెల్ అధ్యక్షుడు కర్నేన గౌరునాయుడు పుట్టినరోజు సందర్భంగా పేదల ఉచితంగా భోజనాలు ఏర్పాటు చేసినందుకు వారికి ఎంఎల్‌ఎ నిమ్మల రామానాయుడు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ కర్నేన రోజారమణి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి బాబు, జివి పాలవలస తులసీరావు, మేడిశెట్టి కేశవ, పిసిని రాము కలిశెట్టి అప్పారావు పాల్గొన్నారు.

మాలల చైతన్య మహాసేన జిల్లా అధ్యక్షునిగా కోనాల

ప్రజాశక్తి - ఉండి

మాలల చైతన్య మహాసేన జిల్లా అధ్యక్షుడిగా చినపుల్లేరు గ్రామానికి చెందిన సీనియర్ దళితనేత కోనాల ఏసేబు (యేసు)ను ఎంపిక చేసినట్లు మాలల చైతన్య మహాసేన రాష్ట్ర అధ్యక్షుడు తోకల రాజేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. మాలల చైతన్య మహాసేన రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఏలూరు జిల్లాలో శుక్రవారం నిర్వహించడం జరిగిందని, అందులో భాగంగా జిల్లా అధ్యక్షుడిగా కోనాల ఏసేబును రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకుందని తెలిపారు. అనంతరం నియామక పత్రాన్ని మాలల మహాసేన రాష్ట్ర అధ్యక్షుడు తోకల రాజేష్ బాబు చేతుల మీదుగా ఏసేబు అందుకున్నారు. ఈ సందర్భంగా కోనాల ఏసేబు మాట్లాడుతూ మాలల చైతన్య మహాసేన రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్‌బాబు, రాష్ట్ర కార్యవర్గం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మాలల చైతన్యానికి కష్టపడి పనిచేస్తానని తెలిపారు. తనను జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక చేసి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడికి రాష్ట్ర కార్యవర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

కార్మికులకు భోజనాల పంపిణీ

ప్రజాశక్తి - పెనుమంట్ర

జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం నియోజకవర్గ చిరంజీవి యువత దార్లంక మారుతి ఆర్థిక సహాయంతో జనసేన మండల అధ్యక్షుడు కార్తీక్ జనసేన జిల్లా జాయింట్ సెక్రటరీ షేక్ ముంతాజ్ బేగం ఆలీ అధ్యక్షతన మార్టేరు పంచ గ్రామ భవన కార్మికులకు అధ్యక్షులు బావిశెట్టి వెంకన్న నీలం నాగేంద్రకుమార్ ఆధ్వర్యంలో మార్టేరు పంచ గ్రామ భవన కార్మికులకు భోజనాల ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఉపాధ్యక్షులు భయ్యా బాలాజీ, మిరియాల శ్రీను, కిరణ్‌కుమార్, జగదీష్ కుమార్, ఏళ్ల ఫణి కుమార్ పాల్గొన్నారు.

సీసలిలో అన్న సమారాధన

ప్రజాశక్తి - కాళ్ల

సీసలిలో కనకదుర్గ అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక అలంకరణ చేశారు. గ్రామస్తులు, యాత్రికులు అందించిన పిండి వంటలు అమ్మవారికి నైవేద్యంగా సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉండి ఎంఎల్‌ఎ మంతెన రామరాజు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్న సమారాధన నిర్వహించారు. మాజీ సర్పంచి కట్రెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎంఎల్‌ఎ మంతెన రామరాజును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు నాగేశ్వరరావు, నూకల వెంకటస్వామి, తోట ఫణిబాబు, తోట హరిబాబు పాల్గొన్నారు.

పిఎం విశ్వకర్మ యోజనపై విస్తృత ప్రచారం కల్పించాలి

ప్రజాశక్తి - భీమవరం

ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంపై విస్తృత ప్రచారం కల్పించి చేతివృత్తుల వారికి ఆసరాగా నిలవాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.కృష్ణవేణి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో డిఆర్‌ఒ కృష్ణవేణి అధ్యక్షతన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంపై జిల్లాస్థాయి ప్రమోషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్‌ఒ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పిఎం విశ్వకర్మ యోజన పథకం కింద 18 రకాల వృత్తిదారులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వడంతోపాటు, తక్కువ వడ్డీతో రుణాలను అందజేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని 535 సచివాలయాల ద్వారా ఆధార్ కార్డుతో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. రిజిస్టర్ అయిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు కార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ కాలంలో రూ.2 వేల స్టైఫండ్ అందజేయడం జరుగుతుందన్నారు. శిక్షణ పూర్తయిన అనంతరం రూ.15 వేల రూపాయల విలువ కలిగిన టూల్ కిట్టును అందజేయనున్నట్లు తెలిపారు. రుణం సక్రమంగా చెల్లించే వారికి వ్యాపార అభివృద్ధికి తర్వాతి దశల్లో రూ.2 లక్షలు, రూ.3 లక్షలు రుణం మంజూరు చేయడం జరుగుతుందన్నారు.

పరిశ్రమల ఏర్పాటుతోనే జిల్లా అభివృద్ధి సాధ్యం...

పరిశ్రమల ఏర్పాటుతోనే జిల్లా అభివృద్ధి సాధ్యమవుతుందని, ఈ దిశగా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని డిఆర్‌ఒ అన్నారు. జిల్లా పరిశ్రమలు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సభ్యులతో డిఆర్‌ఒ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుతో పేదవారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి పరిశ్రమల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల ఉయ్యాల ఆదిశేషు, జిల్లా గ్రామ వార్డు సచివాలయాల అధికారి కెసిహెచ్ అప్పారావు, డిపిఒ జివికె మల్లికార్జునరావు, జిల్లా కార్మిక శాఖ అధికారి లక్ష్మి పాల్గొన్నారు.